# వాస్తవం

మార్నింగ్ ఎడిషన్

డెయిలీ.ఇన్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శనివారం
26.07.2025







# బీసీని సీఎం చేయండి

కాంగ్రెస్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి డిమాండ్

## రేవంత్‌కు భాస్కర్,గోబెల్స్ అవార్డులు ఇవ్వాలి

## వచ్చే ఎన్నికల్లో పోటీ చేయ: రామ్‌చందర్ రావు

**హైదరాబాద్ :** బీజేపీ సీనియర్ నేత దత్తాత్రేయ మీద సీఎం రేవంత్‌రెడ్డికి ఉన్న ప్రేమను స్వాగతిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పేర్కొన్నారు. తనకు కాంగ్రెస్‌లో పొన్నం ప్రభాకర్, మహేశ్ కుమార్ గౌడ్‌పై ప్రేమ ఉన్నదని, కాబట్టి కాంగ్రెస్ వెంటనే రేవంత్‌రెడ్డిని తొలగించి వారిద్దరిలో ఒకరికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. బీజేపీ సీనియర్ నేత దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వాలన్న సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్‌పై స్పందిస్తూ.. బీసీని సీఎం చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ బీసీ కాదని రేవంత్ రెడ్డి బీసీ సమాజాన్ని అవమానించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కన్వర్టెడ్ బీసీ అనే కొత్త పదాన్ని సృష్టించారని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ విషయంలో ఇదే మేము ప్రశ్నిస్తే ఏం సమాధానం చెప్తారని నిలదీశారు. 'అత్తారింటికి దారేది' సినిమాలో బ్రహ్మానందంకు భాస్కర్ (మిగతా 6లో)



బీజేపీ సీనియర్ నేత దత్తాత్రేయ మీద సీఎం రేవంత్‌రెడ్డికి ఉన్న ప్రేమను స్వాగతిస్తు న్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్‌రావు పేర్కొన్నారు. తనకు కాంగ్రెస్‌లో పొన్నం ప్రభాకర్, మహేశ్‌కుమార్ గౌడ్‌పై ప్రేమ ఉన్నదని, కాబట్టి కాంగ్రెస్ వెంటనే రేవంత్‌రెడ్డిని తొలగించి వారిద్దరిలో ఒకరికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

## హీరోయిన్ల ఫోన్లను రేవంత్ రెడ్డి ట్యాప్ చేయిస్తున్నారు

పాడి కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



సీఎం రేవంత్ రెడ్డి దౌర్జన్యంగా వ్యవ హరిస్తున్నారని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతల ఫోన్లను ట్యాపింగ్ చేస్తునా న్నరని ఆరోపించారు. 6

## ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారులు

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

6

## ప్రధాని మోదీ విదేశీ పర్యటనలు

మూడేళ్లలో రూ.295 కోట్ల ఖర్చు



5

## తెలంగాణలో భారీ వర్షాలు



5

## రిటైర్మెంట్ తర్వాత ప్రభుత్వ పోస్టు స్వీకరించను

సీజేఐ బీఆర్ గవాయ్

**అమరావతి:** పదవీ విరమణ తర్వాత ఎటువంటి పోస్టును స్వీకరించబోను అని సీజేఐ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలోని దారాపూర్ స్వగ్రామంలో ఆయన్ను శుక్రవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రిటైర్మెంట్ తర్వాత ఎటువంటి ప్రభుత్వ హోదాను స్వీకరించబోను అని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. రిటైర్మెంట్ తర్వాత తనకు కావాల్సినంత సమయం దొరుకుతుందని, అప్పుడు ఎక్కువ సమయాన్ని దారాపూర్, అమరావతి, నాగపూర్‌లో గడపనున్నట్లు ఆయన తెలిపారు. సీజేఐ గవాయ్ ఈ ఏడాది నవంబర్‌లో రిటైర్ కానున్నారు.



స్వగ్రామంకు విచ్చేసిన గవాయ్‌కు భారీ సంఖ్యలో ప్రజలు స్వాగతం పలికారు. కేరళ, బీహార్ మాజీ గవర్నర్, తండ్రి ఆర్ఎస్ గవాయ్ స్మారకం వద్ద నివాళి అర్పించారు. కుటుంబసభ్యులతో కలిసి ఆయన వార్షిక కార్యక్రమంలో పాల్గొన్నారు. దారాపూర్ మార్గంలో నిర్మించనున్న గేట్‌కు ఆయన శంకుస్థాపన చేశారు.

## ఏపీ, తెలంగాణ డీలిమిటేషన్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు



**ఢిల్లీ:** తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి 2022లో పిటిషన్ దాఖలు చేశారు. జమ్ము కశ్మీర్‌లో పునర్విభజన సమయంలో.. ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌తో కూడి ధర్మాసనం ఇవాళ విచారణ చేపట్టింది. రాజ్యాంగంలోని 170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 26కు పరిమితి ఉందని ఈ సందర్భంగా ధర్మాసనం తెలిపింది. 2026లో మొదటి జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని (మిగతా 5లో)

# పారిశుద్ధ్య పనులు నిర్వహించిన యువకులు

వాస్తవం:గోదావరిఖని

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 44 డివిజన్‌లో పారిశుద్ధ్య పనులను పోయిల సతీష్ ఆధ్వర్యంలో స్థానిక యువకులు స్వచ్ఛందంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోయిల సతీష్ మాట్లాడుతూ 44 వ డివిజన్ లో చిన్న చిన్న చెట్ల పొదల వల్ల పాములు తేళ్ళ ,విష కీటకాలు రావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు ఈ విషయంపై కార్పొరేషన్ సిబ్బందికి తెలియజేసిన వారి నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో స్థానికులతో కలిసి అక్కడ ఉన్న చెట్ల పొదలను తీయించడం జరిగింది. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జబ్బులు వస్తాయని అంతేకా



కుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక లో మెయిన్ రోడ్డు,మెయిన్ చౌరస్తాలలో కాకుండా ఇలాంటి చిన్న చిన్న గల్లిలో కూడా పారిశుద్ధ్య పనులు ప్రతిరోజు నిర్వహించాలని పోయిల సతీష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాలాజీ సంతోష్, దాస్, రమేష్, సురేష్,నోముల లక్ష్మి,దేవమ్మ శారద పాల్గొన్నారు.




# ఆర్థిక వృద్ధి సాధించాలి... ఆదర్శంగా నిలవాలి

## రైతులు, మహిళా సంఘాల సభ్యులకు మద్దతుగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**వాస్తవం: సిరిసిల్ల(ఆర్ సి ఇంఛార్జి)**

ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న స్వయం ఉపాధి యూనిట్లతో ఆర్థిక వృద్ధి సాధించాలని, మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఇందిరా మహిళా శక్తి కింద సిరిసిల్ల నియోజకవర్గంలోని వీర్నపల్లి మండలం వన్‌పల్లి గ్రామంలోని శ్రీ వర్షిని గ్రామైక్య మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల విక్రయ దుకాణాన్ని కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నామని, ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు.రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు.

**అభ్యసన సామర్థ్యాల ఆధారంగా బోధించాలి**

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల ఆధారంగా పాఠ్యాంశాలు బోధించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వీర్నపల్లి మండలం వన్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ సెంటర్‌ను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ సెంటర్ లోని తరగతి గదిలో విద్యార్థులకు వెలుతురు సక్రమంగా లేకపోవడం గమనించి, వెంటనే ట్యూబ్ లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.



అంగన్ వాడీ సెంటర్ వంటగది వర్షానికి నీరు కురుస్తున్నందున పాఠశాలలో అదనంగా ఖాళీగా ఉన్న గదిలోకి మార్చాలని ఆదేశించారు.

**ప్రవేశాలు ఎందుకు తక్కువ ఉన్నాయి?**

ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు 30 మంది విద్యార్థులు మాత్రమే ఉండడం గమనించి అడ్మిషన్లు తక్కువగా ఉండడానికి గల కారణాలు ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి





తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

**వీర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**

వీర్లపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్, సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపై ప్రజలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అడిగి తెలుసుకున్నారు. వీర్లపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

# వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజ

వాస్తవం: చందుర్తి

శ్రావణమాసం మొదటి శుక్రవారం పురస్కరించుకొని చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా శ్రీ లక్ష్మీదేవి అమ్మవారికి కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు కందాలై వెంకటరమణాచార్యులు ఆధ్వర్యంలో మహా ఘనంగా మహిళలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రావణమాసంలో ఎంతో పవిత్రమైన రోజు శుక్రవారం. ఆలయంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ శ్రావణ



మాసంలో ప్రతి శుక్రవారం ఆలయంలో కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 8న వరలక్ష్మి వ్రతం సందర్భంగా వరలక్ష్మి వ్రతము, కుంకుమ పూజ మహా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనగలరని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఎంపీ నిధులతో బోరు బావికి భూమి పూజ

వాస్తవం: వేములవాడ ఆర్ సి ఇంచార్జ్



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్ల మెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నిధులతో బిజెపి వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు బూరుగు పల్లి పరమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రూరల్ మండ లం నూకలమర్రి గ్రామంలో బోరు బావికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు వచ్చే నిధులలో 80 శాతం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభు త్వం నుండి వస్తున్నాయని గుర్తు చేశారు. నిధుల మం జూరుకి సహకరించిన జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, అసెంబ్లీ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు ,మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ లకు కృతజ్ఞతలు తె లిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ మల్లే శం, మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, ప్రధాన కార్యదర్శి వనపర్తి పరశురాములు, ఉపాధ్యక్షులు పల్లికొండ నారాయణ, లింగంపల్లి కుంటయ్య, నూకల మర్రి గ్రామ బూత్ అధ్యక్షులు లింగంపల్లి కిషోర్ ,జం గం నరేష్ ,సీనియర్ నాయకులు బూరుగు లక్ష్మణ్, జం గం వంశీ, ఉప్పుల గౌతమ్, సామోజు గౌతమ్, లింగం పల్లి అనిల్, కొత్తపెల్లి గంగాచారి, కొత్తపెల్లి గంగాధర్, సుల్తాన్, శేఖర్ ,శ్రీరామోజు శివ, సోమినేని మహేష్, సోమినేని అరవింద్, నాగుల ప్రసాద్, గుగ్గిళ్ళ ప్రశాంత్, కైరా వెంకటేష్ ,సుధాకర్ రాజు, అనిల్, సాయి కృష్ణ, ప్రభాకర్, చుక్కయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నానో యూరియా వాడకంపై అవగాహన

వాస్తవం: పెద్దపల్లి ఆర్ సి

పెద్దపల్లి మండలం రాఘవపూర్ రైతువేదికలో ఐ ఎఫ్ ఎఫ్ సి ఓ కంపెనీ ఆధ్వర్యంలో డీలర్లకి వ్యవసాయ శాఖ సిబ్బందికి నానో యూరియా వాడకం మీద అవ గాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భక్తి శ్రీనివాస్ మాట్లాడుతూ..500 ఎమ్మెల్ నానో యూరియా బాటిల్ ఒక 45 కిలోల యూరియా బస్తాకి సమానమని,పనిచేసే సామర్థ్యం నా నో యూరియాకు ఎక్కువగా ఉంటుందని మరియు చా లా సులువుగా చాలా రకాల పురుగుమందులు,నానో డిఏపి నానో యూరియా కూడా నానో జింక్ తో పాటు కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని తెలియజేశారు. కాబట్టి రైతు సోదరులు 30 రోజుల తర్వాత నానో యూరియాను వాడుకోవచ్చని నానో యూరియా డ్రోన్ల ద్వారా కానీ చేతి పంపుల ద్వారా గాని పిచికారీ చేసు కోవచ్చని ధర కూడా యూరియా బస్తా కంటే తక్కువ గా ఉంటుంది కాబట్టి ఖర్చు కూడా ఆదా అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకు లు శ్రీనాథ్,పెద్దపల్లి ఓదెల కాల్వ శ్రీరాంపూర్ జూలపల్లి ఎలిగేడు మండల వ్యవసాయ అధికారులు,మండల వ్యవసాయ విస్తీర్ణాధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా వైద్యాధికారి సంగారెడ్డి

వాస్తవం : అందోల్



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని ఎలాంటి జ్వరం వచ్చినా అశ్రద్ధ చేయకుండా వెం టనే డాక్టర్‌ను సంప్రదించాలని వైద్యుల సలహాల మేరకే మందులు వాడాలని జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ సంగారెడ్డి అన్నారు. శుక్రవారం జోగిపేట పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌజన్య, ఆర్ఎంఓ అశోక్, వైద్య సిబ్బందితో కలిసి జోగిపేట ప్రభుత్వ ఆసు పత్రిలోని ప్రతి వార్డును కలియ తిరుగుతూ రోగులకు ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తె లుసుకున్నారు. వైద్య సేవలు మెరుగు పరచాలని, డాక్ట ర్లు సమయ పాలన పాటించాలనీ అధికారులను ఆదే శించారు. ఓపీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్క డ వైద్యులు మెరుగైన వైద్యం అందిస్తున్నారని రోగులు చెప్పడంతో ఆయన వైద్యులను అభినందిస్తూ సీజనల్ వ్యాధులు సమయం కాబట్టి మరింత మెరుగైన వైద్యం చేసే విధంగా వైద్యులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారికి సూచించారు. ఇన్ పేషెంట్ రోగులకు డైట్ ఫుడ్, పాలు, ఇడ్లీ బ్రెడ్, ఫ్రూట్స్ పోషక ఆహార పదార్థాలు అందించాలని ఆదేశించారు. ముందస్తు వర్షాకాలం సీజ నల్ వ్యాధులు పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నా రు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ సంగారెడ్డి మాట్లాడుతూ..జ్వరం వచ్చినప్పుడు వెంటనే రక్తపరీక్ష చేయించుకుని అది ఏ రకమైన జ్వరమో నిర్ధారించుకోవాలి. ఇష్టానుసారంగా సొంత వైద్యా నికి పోవద్దు.వాతావరణ మార్పుల కారణంగా అనేక సమస్యలు చుట్టుముడతా యాని ఈ సమయంలో వ్యా ధులు సంక్రమించనుండడంతో చాలా మంది ఇబ్బం దులు పడే అవకాశముందన్నారు. విధుల పట్ల ఎవరు ని ర్లక్ష్యంగా వ్య వహరించిన శాఖ పరంగా చర్యలు ఉం టాయని ఆయన హెచ్చరించారు. ఈయన వెంట వైద్యు లు, వైద్య సిబ్బంది, పలువురు ఉన్నారు.

# జేఈఈ నీట్ పరీక్షలకు ఆన్‌లైన్ కోచింగ్ తరగతులను ప్రారంభించిన కలెక్టర్



వాస్తవం :ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం, దుమాల ఏకలవ్య మాడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో అన్ అకాడమీ పేరుతో జేఈఈ, నీట్ పరీక్షలకు ఆన్‌లైన్ కోచింగ్ తరగతులను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ప్రారంభించారు. విద్యార్థులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసు కొని పోటీ పరీక్షల్లో రాణించాలని తెలిపారు. పదో తరగతి తరువాత విద్యార్థులకు జేఈఈ ప్రవేశ పరీక్ష రాసేందుకు అవసరమైన శిక్షణ అందించాలని సిబ్బం దికి సూచించారు. జిల్లా కలెక్టర్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, పాఠశాలలోని వంట గది, డైనింగ్ హాల్, స్టాక్ రూమ్‌లను పరిశీలించారు. విద్యా ర్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠ శాల పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదే శించారు .ఈ కార్యక్రమంలో షకీల్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలను అమ్ముతున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం

## ఎంఈఓ ఆఫీస్ పక్కనే ఓ ఇంట్లో పట్టుకున్న డివైఎఫ్ఐ నాయకులు

వాస్తవం: ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండలంలోని శ్రీ చైతన్య పాఠశాల యా జమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకా లను విద్యార్థులకు అధిక ధరలకు అమ్ముతూ మండల విద్యాధికారి కార్యాలయం పక్కనే ఓ ఇంట్లో పుస్తకాల డంప్ ను ఏర్పాటు చేయగా శుక్రవారం డి వై ఎఫ్ ఐ విద్యార్థి నాయకులు పట్టుకొని మండల విద్యాధికారికి సమాచారం అందించారు. ఎల్లారెడ్డిపేట మండల కేం ద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం మాజీ జెడ్పిటిసి కార్యాలయం పక్క షట్టర్లో పుస్తకాలను డంపు చేసి విద్యార్థులకు వారే స్వయంగా అధిక ధరలకు అమ్ముతున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్ మండిపడ్డారు. శ్రీ చైతన్య యాజమాన్యంపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారు లను కోరారు. అదేవిధంగా ఎంఈఓ ఆఫీసుకు కూత వేటు దూరంలో పుస్తకాలు అమ్ముతుండడం అధికారుల కు ఎందుకు తెలియడం లేదని ప్రశ్నించారు. వెంటనే పుస్తకాల స్టోర్ను సీజ్ చేసి విద్యాసంస్థ పై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. గతంలో రెండుసార్లు నోటీ సులు ఇచ్చినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించు కోలేదని పేర్కొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

**వాస్తవం: పెద్దపల్లి ఆర్ సీ**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక – ఒక్క మార్పు అభి వృద్ధికి మలుపు అనే నినాదంలో భాగంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సిడిఎంఏ (కమిషనర్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ),జిల్లా కలెక్టర్ ఆదే శాల మేరకు పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో డ్రై డే ఫ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు మెప్మా సిబ్బంది ఆశా వర్కర్లతో ప్రతి వార్డులో ఇంటి యజమానులకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ..గత మూడు రోజుల నుండి ఏడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పెద్దపల్లి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మీ ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవలని ఇంట్లో పాత టైర్లు, డబ్బులు,కొబ్బరి బొండాలు,కులర్ డబ్బల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అని ఉన్నట్లయితే అందులో వర్షపునీరు నిల్వవుండి నీటిపై దోమలు గుడ్లు పెట్టి దోమలు అభివృద్ధి చెందుతాయని అట్టి దోమల వల్ల మలేరియా,డెంగ్యూ వంటి విషజ్వరాలు సోకి మరణాలు సంభవిస్తాయని అన్నారు. అన్ని వార్డులో వార్డ్ ఆఫీసర్, ఆర్పీ,ఏఎన్ఎం,ఆశ వర్కర్,అంగన్వాడి కార్యకర్తలతో సమన్వయంతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందుకు వార్డు ప్రజలు సహకరించాలని అన్నారు. కూరగాయల మార్కెట్ యజమానులు మీ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే మటన్,చికెన్ విక్రయించే వ్యాపారులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు మీ ఇంట్లో వెళ్లే చెత్తను రోడ్లపై,మురికాలువల్లో వేయకుండా తడి పొడి చెత్తగా వేరు చేసి మా మున్సిపల్ సిబ్బందికి అందచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు,సానిటరీ ఇన్స్పెక్టర్లు,మున్సిపల్ మరియు ఆశా వర్కర్లు మెప్మా ఆర్పీలు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం

**వాస్తవం:ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలంలో గొల్లపల్లి వద్ద ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ పంజ సంపత్ కుమార్ అధ్యక్షతన ప్రారంభోత్సవం శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొమ్మాటి నరసయ్య, సద్ది లక్ష్మారెడ్డి,రాంరెడ్డి, జిల్లా నాయకులు గౌస్, శ్రీనివాస్ ప్రెస్ క్లబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మటి నరసయ్య మాట్లాడుతూ ఇది శుభ పరిణామం ఎల్లారెడ్డిపేటలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రభుత్వ పథకాలను ముందుకు నడిపిస్తూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ ముందుకు సాగుతున్న ప్రింట్ అండ్ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులను కొనియాడారు. లక్ష్మారెడ్డి, గౌస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాత్రికేయులకు అండగా ఉంటుందని, ఎక్కడ ఏ సమస్యలు వచ్చినా అండదండగా ఉంటామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియ జేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటుగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంజ సంపత్ కుమార్, గాంధీ బాబు,రెడ్డి మల్ల సత్యనారాయణ, రమేష్ నారాయణ, భూశంకర్, కృష్ణ, మిరియాలుకార్ శ్రీనివాస్.ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అమ్మపేరుతో ఒక్క మొక్క నాటండి

### బిజెపి పట్టణాధ్యక్షుడు సబ్బాని సంతోష్

**వాస్తవం:మంథని:**



శుక్రవారం మంథని భారతీయ జనతా పార్టీ పట్టణాధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి అమ్మ పేరుతో మొక్క అనే కార్యక్రమాన్ని బోయినపేటలోని బలవీర హనుమంతుని గుడి ఆవరణలో చేపట్టారు. పర్యావరణాన్ని రక్షించాలని సదుద్దేశంతో సకాలంలో వర్షాలు కురవాలని,స్వచ్ఛమైన ప్రాణవాయువు ప్రాణకోటికి జీవనాధారం కాబట్టి ప్రతి ఒక్క మనిషి అమ్మ పేరుతో ఒక మొక్క నాటితే ఈ దేశం సస్యశ్యామలం అవుతుందని భావించి ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వర్షాకాలంలో నిర్వహించాలని దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగోజు శ్రీనివాస్,పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్,పట్టణ ఉపాధ్యక్షుడు బొల్లంపల్లి లక్ష్మణ్,పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు,బిజెపి నాయకులు పిడుగు సురేష్,కొంతం సమయ్య గ్రామ ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వైనాల రాజు



**కమాన్ పూర్, జూలై 25 :** కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వైనాల రాజును నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా మంత్రి శ్రీధర్ బాబుకు నమ్మిన బంటుగా ఉంటూ గత ఎన్నికల్లో మండలంలో తన వంతుగా ఎన్నికలలో అందరితో కలిసి శ్రీధర్ బాబుకు మెజార్టీ రావడానికి కారణమయ్యారు. అలాగే వైస్ చైర్మన్ గా మద్దెల రాజయ్య, సభ్యులుగా గుమ్మడి వెంకన్న, అబ్దుల్ రఫీక్, గుగులోతు ప్రవీణ్ కుమార్, పుల్లెల సతీష్, ఆరెల్లి శ్రీనివాస్, దాసరి గట్టయ్య, ముసుగుల నరేందర్ రెడ్డి, జాగిరి సమ్మయ్య, సిద్ధం మురళి, బీ బుచ్చారావు, గుండ భాస్కర్, సురభి జగన్ మోహన్ రావు, ఇనగంటి భాస్కరరావుతో పాటు జిల్లా మార్కెటింగ్ అధికారి, మంథని వ్యవసాయ ఏడీ, కమాన్ పూర్ గ్రామ ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా వైనాల రాజు చైర్మన్ గా నియమితులు కావడంతో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేసుకుంటున్నారు.

# గంజాయి కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

### 109 గ్రాముల గంజాయి, రెండు మొబైల్ ఫోన్స్ స్వాధీనం

### గంజాయి సేవించిన, క్రయవిక్రయాలు జరిపినా కఠిన చర్యలు : సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి

**వాస్తవం:ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన సూర అజయ్ తండ్రి రమేశ్ వయస్సు19,సూర ప్రదీప్ తండ్రి నర్సయ్య వయస్సు 18 గూడెం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గంజాయికి అలవాటు పడిన వారికి ఎక్కువ ధరలకు అమ్ముతూ వాటితో జల్సాలు చేస్తుం దేవారు.గూడెం గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం దగ్గర ఇద్దరు వ్యక్తులు నిషేధిత గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు ముస్తాబాద్ ఎస్.ఐ గణేష్ ఆధ్వర్యంలో అక్కడికి వెళ్లగా అనుమానాస్పదంగా కనిపిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద 109గ్రాముల గంజాయి దొరకడంతో స్వాధీ నం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని సి.ఐ మొగిలి తెలిపారు. అక్ర మంగా గంజాయి సేవించిన, క్రయ విక్రయాలు జరిపిన, కఠిన చర్యలు తప్పవ ని ఈసందర్భంగా హెచ్చరించారు. యువత డ్రగ్స్ బారినపడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి జిల్లాలో స్పెషల్ డ్రైవ్‌లు ,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు. జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.

# పెరిగిన ఎరువుల ధరలు

## సాగుకు రైతులకు భారం
## అప్పులతో వరి, పత్తి,మిర్చి సాగు

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (గొట్టె మనోహర్)**

వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న రైతులకు పత్తి, మిర్చి, వరి పొలాల సాగుకు భారంగా మారింది. ఎరువుల మందుల ధరలు పెరగడంతో రైతులు ఇబ్బం దులకు గరవుతున్నారు. అప్పులతో వరి పొలాలు, పత్తి, మిర్చి పంటలు సాగు చేస్తున్నారు. పత్తి, మిర్చి, వరి విత్తనాలు కొనుగోలు చేసి పంటలు సాగు చేస్తున్నారు. పత్తి, మిర్చి,వరి పొలాలు సాగుకు ట్రాక్టర్ల సహాయం తో చదును చేసి విత్తనాలు విత్తుతున్నారు. పత్తి, మిర్చి పంటకు, వరి పొలాలకు వరి నారుమడి, వరినాట్లు వేసేందుకు రైతులకు పెట్టుబడి పెరిగింది. ఖరీఫ్ సీజ న్‌లో వరి పొలాలు సాగు చేసేందుకు స్థానిక కూలీలకు రూ.350 చెల్లించాలి. వరి నాట్లు చేసేందుకు కూలీల కొరత నెలకొంది. దాంతో వరి నాటు వేసేందుకు బీహా ర్, మహారాష్ట్ర లకు చెందిన వలస కూలీలు రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చి పని చేస్తున్నారు. వరి పొలాలు నాట్లు వేసేందుకు బీహార్, మహారాష్ట్ర లకు చెందిన మహిళలు, పురుషులు ఎకరానికి వరి పీకి నాటు వేస్తే రూ.5 వేలు గుత్తగా వసూలు చేస్తున్నారు. గత ఏడాది కన్నా ఈ సంవత్సరం పెట్టుబడి పెరిగింది. ఎరువుల మందుల ధరలు పెరిగాయి. పొటాష్ బస్తా రూ.1535 నుండి రూ1800, 20-2-013 బస్తా రూ.1300 నుండి రూ.1425, 20-20-013(గ్రోమోర్) బస్తా రూ.1300 నుండి రూ.1350, 29-20-013(పీ పీ ఎల్) బస్తా రూ.1300 నుండి రూ.1400, 10-26-26 బస్తా రూ.1470 నుండి రూ.1800, 12-32to 16(ఇప్కో) బస్తా రూ.1470 నుండి రూ.1720, 16-16-16 బస్తా రూ.1450 నుండి రూ. 1600 వరకు, గోళికలకు, యూరియా బస్తాకు రూ. 270 కి పెరిగిం ది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ఎరువుల మందులు కొరత నెలకొంది. జిల్లాలోని చందుర్తి, రుద్రంగి మండలాల్లో మందులు నాలుగు రోజులపాటు లేనందువల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. తప్పని పరిస్థితుల్లో ప్రైవేటు వ్యాపారుల ద్వారా అదనపు ధరలతో రైతులు కొనుగోలు చేసే పరిస్థితి నెలకొంది. జిల్లావ్యాప్తంగా యూరియా స్టాక్ లేదు. పంటల సాగు కోసం రైతులు ఎరువుల మందులు కొరత ఉండడంతో ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించడంతో ఉన్న రేటుకు రూ. 50 అధికంగా వసూలు చేస్తున్నారు. రైతులకు పంటల సాగు అన్ని రకాల ఎరువుల మందులు కొరత లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని రైతులకు కోరుతున్నారు.

**మందుల ధరలు బాగా పెరిగాయి**
**రైతు ముదిగంపల్లి మురళి**



వ్యవసాయంతో బతుకుతున్న తమకు గత ఏడాదికన్నా కాంప్లెక్స్, యూరి యా ధరలు బాగా పెరిగాయి. ఒక్కొక్క బస్తాకు వాటికి తగ్గట్టు రెండు మూడు వందలు పెరగడంతో భారంగా మా రింది. ప్రభుత్వ సబ్సిడీతో రైతులను కాపాడాలి.

**వరి నాట్లు వేసేందుకు కూలీల కొరత**
**రైతు మర్రి ప్రభాకర్**



ఖరీఫ్ సీజన్‌లో వరి నాట్లు వేసేందుకు స్థానిక కూలీల కొరత ఉంది. వరి పొలాలను చదువును చేసి కూలీలను ఆశ్రయించగా బీహార్, మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన వలస కూలీలు వచ్చి వరి పీకి నాట్లు వేసేందుకు ఐదు వేలు ఖర్చు అవుతుంది. రైతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఆదుకోవాలి.

**వ్యవసాయమే జీవనాధారం**
**రైతు తిప్పని బక్క రామయ్య**



వ్యవసాయమే జీవనాధారం. పుట్టిన ప్పటి నుండి వ్యవసాయంతో బతుకు తున్నాం. సాగునీరు, విద్యుత్తు సమస్య లేదు. ఎరువుల మందులు బాగా పెరి గాయి. పెట్టుబడి పెరిగింది.అసలు కాలం కాకుండా ఆ కాలంగా వర్షాలు కురిపిస్తుండగా విత్తిన పంటలు పండి చేతికందే దాకా భయంగానే ఉంది.



**ఎరువుల మందులు**
**అందుబాటులో లేవు**
**రైతు బొద్దు నారాయణ**

| ఎరువు | పాత ధర | కొత్త ధర |
|---|---|---|
| | (రూపాయల్లో..) | |
| పొటాష్ | 1,535 | 1,800 |
| 20-20-013 | 1,300 | 1,425 |
| 20-20-013(గ్రోమోర్) | 1,300 | 1,350 |
| 20-20-013(పీపీఎల్) | 1,300 | 1,400 |
| 10-26-26 | 1,470 | 1,800 |
| 12-32-16(ఇప్కో) | 1,470 | 1,720 |
| 16-16-16 | 1,450 | 1,600 |





వ్యవసాయం తప్ప మరో పని లేదు. పొలం పనులతోనే బతుకుతున్నాను. కూలీలు కొరతతో వలస కూలీలతో వరి పొలాలు నాట్లు వేస్తున్నాం. నాలుగు రోజులుగా ఎరువులు సహకార సంఘంలోని గోదాంలో స్టాక్ లేదు. ప్రైవేటు వ్యాపారుల ద్వారా కొనుగోలు చేసే పరిస్థితి నెలకొంది. రైతు గోస లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి.

**డీలిమిటేషన్ పిటీషన్**

## సుప్రీం కొట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొంది.ఈ పిటిషన్‌ను అనుమతిస్తే మిగ తా రాష్ట్రాల నుంచి కూడా డీలిమి టేష న్‌పై పిటిషన్లు వచ్చే అవకాశం ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. జమ్ము కశ్మీర్‌పై ప్రత్యేక దృష్టిసారించాలన్న వాదనను కూడా ధర్మాసనం తిరస్కరిం చింది. జమ్ము కశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి మినహాయించడం.. ఏకపక్షం, విప క్షం కాదని చెబుతూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

## తెలంగాణలో భారీ వర్షాలు

వాయువ్య బంగాళాఖాతం, బెంగాల్ తీర ప్రాంతంలో ఏర్పడిన వా యుగుండంతో రాగల నాలుగురోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుము లు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకా శాలున్నాయని వివరించింది.ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచి ర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫా బాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామా బాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, రం గారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహ బూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారా యణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది.

## ప్రధాని మోదీ విదేశీ పర్యటనలు
## మూడేళ్లలో రూ.295 కోట్ల ఖర్చు

ప్రధాని మోదీ విదేశీ పర్యటనలకు అయిన ఖర్చు వివరాలను కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. 2021 నుంచి 2024 డిసెంబర్ వరకూ ప్రధాని విదేశీ పర్యటనలకు అయిన మొత్తం ఖర్చు దాదాపు రూ.295 కోట్లు అని తెలిపింది.విదేశీ పర్యటనలకు మోదీ వెళ్లిన ప్పుడు వివిధ ఏర్పాట్ల కోసం అక్కడి దౌత్య కార్యాల యాలు ఎంత ఖర్చు చేశాయో వెల్లడించాలని రాజ్యస భలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఓబ్రియన్ అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. 2021-24 మధ్య ప్రధాని విదేశీ పర్యటనకు అయిన ఖర్చు రూ.295 కోట్లుగా పేర్కొన్నారు. 2025లో ఫ్రాన్స్ పర్యటనకు రూ.25 కోట్లకుపైగా ఖర్చైనట్లు తెలిపారు.

## మహిళ అదృశ్యంపై కేసు నమోదు

వాస్తవం: చందుర్తి



చందుర్తి మండలం అశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మహిళ అదృశ్యంపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ప్రకటించారు.గెంట్యాల నర్మద కొడుకు శ్రీనివాస్ 10 నెలల క్రితం ఉపాధి కొరకు దుబాయ్ వెళ్ళగా,ప్రస్తుతం తన కోడలితో పాటు తాను ఉంటున్నాని,అక్రమంలో గురు వారం దాదాపు ఉద యం 9 గంటలకు తన కోడలు గెంట్యాల అఖిల వేములవాడలో కిరాణా సామానులు తీసుకొస్తానని చెప్పి పిల్లల్ని ఇంట్లో వదిలిపెట్టి వెళ్లి, సాయంత్రం వరకు రాకపోగా, తన కోడలికి ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చిందని చుట్టుపక్కల వెతికిన బంధువుల వద్ద ఆరా తీసిన ఎలాంటి ఆచూకీ లభించలేదని చందుర్తి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.






## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమావేశమైన అంతర్గాం తాసిల్దార్

వాస్తవం : రామగుండం

రామగుండం పెద్దపల్లి జిల్లా అంతర్గా మండలం మండల కేంద్రంలోని అంతర్గాం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధిత అంశాలపై అంతర్గాం తాసిల్దా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు,తూమూ రవీందర్ పటేల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రతి ట్రాక్టర్ ఇసుక 1000 రూపాయలు, మేస్త్రీలు, సెంట్రింగ్ వ్యక్తులకు ప్రతి చదరపు అడుగుకు తీసుకోవాల్సిన రుసుము ఇటుక బట్టీలు ప్రతి ఇటుకకు 5.250 మాత్రమే వసూలు చేయాలని అలాగే పంచాయతీ సెక్రెటరీలు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధిత గుర్తింపు కార్డులను ఇవ్వాలని అలాగే ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ రవాణా కాకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలపై చర్చించడం జరిగిందని అంతర్గాం తహసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల జిల్లా సంఘం అధ్యక్షులు తుమ్ రవీందర్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవీందర్ పటేల్ ,డిప్యూటీ తాసిల్దార్ మల్యాల తిరుపతి మండల ప్రజాపరిషత్ అధికారి బైరి వేణుమాధవ్ ,అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి, ఇంద్రమ్మ ఇండ్ల హౌసింగ్ ఏఈ సంజయ్ చారి ,వివిధ శాఖల అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక,మట్టి అందించాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ఎల్లారెడ్డిపేట మండలం తురకాశీపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలించిన కలెక్టర్

వాస్తవం : ఎల్లారెడ్డిపేట



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక, మట్టి అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాల తురకాశీపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో లబ్ధిదారులు తమ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మట్టి సమస్య ఉన్నదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక, మట్టి కోసం సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఆయా మండలాల తహసీల్దార్ల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. లబ్ధిదారులకు ఇబ్బంది కాకుండా చూడాలని ఆదేశించారు. ఎంపీడీఓలు నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్ణీత గడువులోగా నిర్మించుకోవాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు

# ఉపాధ్యాయులు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

విద్యా బోధనలు ఏఐ టూల్స్ వాడకం పట్ల అవగాహన పెంచుకోవాలి

జిల్లాలో మెరుగైన విద్య అమలుపై ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

వాస్తవం : పెద్దపల్లి



శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో మెరుగైన విద్య అమలుపై ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.మన జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై ఉపాధ్యాయుల నుంచి సలహాలు సూచనలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి శుక్రవారం జిల్లాలో కొంతమంది ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపరిచేందుకు సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఉపాధ్యాయులకు ఉన్న సమస్యలను జిల్లా మరిది మేరకు తాము పరిష్కరిస్తామని,మిగిలిన సమస్యలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.విద్యార్థులు కొంతమందికి ఆధార్ కార్డు లేదని ఉపాధ్యాయులు తమ దృష్టికి తీసుకుని వస్తే ప్రతి మండలంలో స్పెషల్ క్యాంపెయిన్ చేపట్టి విద్యార్థులకు ఆధార్ కార్డు జారీ చేసేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ గుర్తు చేశారు.సీ గ్రేడ్ విద్యార్థుల కోసం ప్రత్యేక వర్క్ బుక్స్,స్పెషల్ టీచింగ్ ప్లాన్ తయారు చేయాలని,హై స్కూల్ లో ఇంగ్లీష్ చదవడం రాని పిల్లల కోసం ప్రతిరోజు గంట సేపు ప్రత్యేకంగా తరగతుల నిర్వహించి కనీస విద్యా ప్రమాణాలు నేర్పించాలి,అంగన్‌వాడి కేంద్రాల పిల్లల ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చూడాలని,ప్రాథమికోన్నత పాఠశాలలో కూడా ఐ.ఎఫ్.పి ప్యానల్స్ ఏర్పాటు చేయాలి వంటి సలహాలను ఉపాధ్యాయులు అందించారు.ఉపాధ్యాయులకు ఎఫ్.ఆర్.ఎస్ మినహాయించి మిగిలిన నాన్ అకాడమిక్ పనులు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి ప్రమాణాలు పెంచేందుకు ఏఐ టూల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.పాఠశాల సంబంధించి సంపూర్ణ వివరాలు యూ.ఐ.డి.సి పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు.ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సర్వే ప్రకారం 9వ తరగతి పిల్లలు మ్యాథ్స్,సైన్స్,సోషల్ సబ్జెక్టులలో చాలా మంది వెనుకబడి ఉన్నారని,ఉన్నత పాఠశాలలో బోధన పద్ధతులు ఇంప్రూవ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలంలో మిడ్ డే మీల్స్ యాప్ ద్వారా వివరాల నమోదు చేస్తున్నామని,జిల్లా వ్యాప్తంగా అమలుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,ఉపాధ్యాయులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### మహిళలకు కేసీఆర్

## గిఫ్ట్ ఏ స్మైల్ కిట్లు పంపిణీ



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో బిఆర్ ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంఛార్జి చెల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు కేటీఆర్ జన్మదినం పురస్కరించుకొని గిఫ్ట్ ఏ స్మైల్ ద్వారా కేసిఆర్ కిట్లను శుక్రవారం బాలింతలకు పంపిణీ చేశారు. ఈ కిట్లను పొందడం ద్వారా బాలింతలు సంతోషాన్ని వ్యక్తపరిచారు. కెసిఆర్, కేటీఆర్ లు ఆయురారోగ్యాలుతో ఉండాలని వారి జీవితం ఉన్నతంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బైరగోని రమేష్, మరాఠీ మల్లిక్, ముత్యాల నరేష్, బండి శ్రావణ్, రాజశేఖర్, మల్లారెడ్డి, సాగర్, మధు, రాజు, దేవరాజు, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాదాల నివారణపై

## విద్యార్థులకు అవగాహన



వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణంలోని బాలికల పాఠశాలలో శుక్రవారం అగ్నిమాపక సిబ్బంది వరదలు, అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేములవాడ అగ్నిమాపక అధికారి ఎన్. అనిల్ కుమార్ మాట్లాడుతూ..అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే తీసుకోవలసిన జాగ్రత్తలు, అప్రమత్త చర్యలపై వివరంగా అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ స్టేషన్కి సమాచారం ఇవ్వాలని సూచించారు.




# గీత కార్మికులను విస్మరిస్తే ప్రభుత్వ పతనం ఖాయం



**తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్**

**గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్**

వాస్తవం : అడ్డగూడూరు

గీత కార్మికులను విస్మరిస్తే ప్రభుత్వం పతనం ఖాయమని తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపూరి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు లింగాల రామస్వామిగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశానికి తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గీతన్నలను విస్మరించిందని, తెలంగాణ రాష్ట్రంలో సుమారు 20 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని, ప్రభుత్వ లెక్కల ప్రకారం 2 వేల గౌడ కల్లుగీత సొసైటీలు ఉన్నాయనీ, సొసైటీకి 10 ఎకరాల భూమిని కేటాయించి తాటి,ఈత చెట్లను పెంచడానికి సంరక్షణ కోసం భూమి కేటాయిస్తే, స్వచ్ఛమైన పకృతి పానీయాన్ని ప్రజలకు అందిస్తామని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో సుమారు కోటి తాటి చెట్లు ఉన్నాయని వాటికి గౌడ కులస్తులందరూ ఒక్కొక్క తాటి చెట్టుకు పది రూపాయలు చొప్పున పన్ను చెల్లిస్తామని,ప్రభుత్వం తరపున ప్రతి ఒక్క తాటి చెట్టుకు పది రూపాయలు పన్ను చెల్లించి ట్రస్టు ఏర్పాటు చేసి గీత కార్మికుల అభివృద్ధి కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూజారి సైదులు గౌడ్, గడ్డం సోమయ్య గౌడ్,లాలయ్య గౌడ్,ఆకుల సత్తయ్య గౌడ్,యాదగిరి గౌడ్, సైదులు గౌడ్,నాగరాజు గౌడ్,వెంకన్న గౌడ్పాల్గొన్నారు.

# బీమా సంరక్షణ అనేది ప్రతి ఒక్క కుటుంబానికి అవసరం



**ఎల్ఐసి డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి**

వాస్తవం : చేవెళ్ల

బీమా సంరక్షణ అనేది ప్రతి ఒక్క కుటుంబానికి అవసరం అని భారతీయ జీవిత బీమా సంస్థ డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం శంకర్పల్లి మండల కేంద్రానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ సుధాకర్ గౌడ్ ఈనెల 07/07/2025 తేదీన ఏడు పాలసీలు ఒకటే రోజు చేసి డివిజనల్ అధికారులచే శభాష్ అనిపించుకున్నాడు. అనంతరం ఎల్ఐసి ఏజెంట్ సుధాకర్ గౌడ్ ను పై అధికారులు ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుధాకర్ గౌడ్ లాంటి ఏజెంట్ ను ఆదర్శంగా తీసుకొని మరి కొంత మంది ముందుకు రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఇదే ఉత్సాహంతో రాబోయే రోజుల్లో మరెన్నో కుటుంబాలకు బీమా రక్షణను అందిస్తూ ఆర్థికంగా స్థిరపడేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎల్ఐసి ఏజెంట్లను కోరారు. ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరు బీమా చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో ప్రజలు బీమా తీసుకునేలా వారికి తెలియజెప్పి ఏజెంట్లు కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో వికారాబాద్ బ్రాంచ్ మేనేజర్ శ్రీరాములు, మార్కెటింగ్ మేనేజర్ ప్రసాదరావు, మేనేజర్ సేల్స్ ఏవీఎస్ సుధాకర్, వికారాబాద్ బ్రాంచ్ అభివృద్ధి అధికారి బాదం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ నగర్‌లో పర్యటించిన అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్త



మేడిపల్లి : వాస్తవం

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేడిపల్లి భగత్ సింగ్ నగర్ కాలనీలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్త పర్యటించారు. పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిల్లేశ్వర్, మేడిపల్లి మండల తహసీల్దార్ హసీనాతో కలిసి గుడిసెల్లో నివాసం ఉంటున్న వారితో మాట్లాడారు. ప్రభుత్వం వారికి సర్వేనెంబర్= 48, 5 ఎకరాల స్థలంలో వేసినటువంటి గుడిసె వాసులకు జీ ప్లస్ టూ ప్రకారం ఇండ్లు నిర్మించి మోడరన్ కాలనీగా తీర్చిదిద్దనున్నామని అందుకు అందరూ సహకరించాలని కోరారు. కానీ అక్కడ నివాసులు ఆవిధంగా నిర్మాణానికి ఒప్పుకోలేదు. తమకు 60 గజాలు పట్టా ఇచ్చి, అందులో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని తమకు అదిశగా తమకు ప్రభుత్వం నుండి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నివాసులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. మీ ప్రతిపాదనను ప్రభుత్వానికి తెలియజేస్తానని తెలిపి అక్కడి నుండి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ,సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ,సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు వి బి బాలరాజ్ కాలనీవాసులు నాగరాజు ఇస్త్రారి సోమరాజు సిహెచ్ మాధవి మహాలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లంచం తీసుకోవడం మా జన్మ హక్కు

**లంచాలను చట్టబద్ధం చేస్తే బాగుంటుందేమో?.**

వాస్తవం : రాజేంద్రనగర్

లంచాలను తీసుకోవడం మా జన్మ హక్కు అన్నట్లుగా కొంతమంది అధికారులు వ్యవహరిస్తున్న తీరు జిహెచ్ఎంసి ప్రతిష్టను మరింత దిగజారుస్తుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతినిత్యం ఏదో ఓచోట లంచావతారుల విశ్వరూపాలు బయటపడుతూనే ఉన్నాయి. తాజాగా రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏసీబీ సోదాలలో డిప్యూటీ కమిషనర్ రవికుమార్ అవినీతికి పాల్పడ్డట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. ఏసీబీ సోదాలు జరగడం ఆనవాయితీగామారిపోయిందని అధికారులు పట్టుబడడం షరా మామూలైపోయిందని జనాలు మండిపడుతున్నారు. కానీ లంచాలకు మరిగిన కొంతమంది అధికారుల తీరు మాత్రం మారడం లేదని తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఎలాంటి మార్పు లేనప్పుడు లంచాలను చట్టబద్ధం చేస్తే బాగుంటుందేమోనని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. అయితే రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి కార్యాలయంలో జరిగిన ఏసీబీ సోదాలలో భాగంగా ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.



## అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తే

# ప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగిస్తాం

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**వాస్తవం : డిండి**

శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా గుండ్లపల్లి (డిండి) మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పై గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు.ఆయా గ్రామపంచాయతీల వారిగా నిర్వహించిన సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జాబితాలో ఎవరైనా అనర్హులు ఉన్నట్లయితే అందుకు బాధ్యులైన వారిని అవసరం అయితే ప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగిస్తామని హెచ్చరించారు.ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా తయారీలో గ్రామపంచాయతీ కార్యదర్శులు సీరియస్ గా తీసుకోవాలని ,అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన మీదటే ఇందిరమ్మ ఇండ్లకు సిఫారసు చేయాలన్నారు. ఎల్ 3 నుండి ఎల్ 1 కు వచ్చి మంజూరైన ఇండ్లను తక్షణమే గ్రౌండ్ చేయాలని ఆదేశించారు.డిండి మండలంలో ఎల్ 3 జాబితా పై మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి కొత్త జాబితాను రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. ఎక్కడైనా ఇల్లు మంజూరై కట్టుకునేందుకు ఆర్థిక పరిస్థితి బాగాలేని మహిళలకు స్వయం సహాయక మహిళ సంఘాల నుండి రుణమిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గృహనిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్‌ను ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా అలాంటి వారి జాబితాను తక్షణమే సమర్పించాల్సిందిగా ఆదేశించారు. ఇల్లు మంజూరైనప్పటికి నిర్మించుకునేందుకు ఇష్టం లేనివారి నుండి స్పష్టంగా ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు.దేవరకొండ ఆర్ డి



ఓ రమణారెడ్డి, గృహనిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, మండల ప్రత్యేకాధికారి మరియు డిటిడబ్ల్యుఓ చత్రు నాయక్,తహసిల్దార్ శ్రీనివాస్ గౌడ్,ఎంపీడీవో వెంకన్న ఈ సమీక్షకు హాజరయ్యారు.

# ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా**

**మేడిపల్లి : వాస్తవం**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి శుక్రవారం పారిశుద్ధ్య సిబ్బందికి మరియు స్వయం సహాయక సంఘాల మహిళలకి నిర్వహించే ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా శుక్రవారం ప్రకటనలో తెలిపారు.శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏదైనా సమస్య ఉన్న ప్రారంభ దశలోనే నిర్ధారించి, దానికి అనుకూలంగా మందులను అవసరమైన చికిత్సలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. వివిధ రకాల విభాగాల వైద్యులచే ఆరోగ్య శిబిరాలను ప్రతివారం ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ ని సందర్శించి స్వయం సహాయక సంఘాల మహిళలని అభినందించారు. త



ర్వాత వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలను నాటారు. పర్యావరణం కాపాడటం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టిఎస్ వివిఎన్ త్రిలేశ్వర రావ్,మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి,మేడిపల్లి తాసిల్దార్ హసీనా,అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభా శంకర్,డిప్యూటీ ఇంజనీర్ సాయినాథ్ గౌడ్, అసిస్టెంట్ ఇంజనీర్ వినిల్ గౌడ్, మేనేజర్లు క్రాంతి కుమార్, కిషోర్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,ఉమేష్ , ఆర్పీలు,స్వయం సహాయక సంఘాల మహిళలు,ఇషా హాస్పిటల్ వైద్య సిబ్బంది,మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడిగా**

# కట్టెకోల సంపత్



**వాస్తవం : రామగిరి**

రామగిరి మండలం రత్నాపూర్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడిగా కట్టెకోల సంపత్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షునిగా భూదారపు రాజయ్య,కోశాధికారిగా కట్టెకోల మల్లేష్ ఎన్నికయ్యారు. వీరిని స్థానిక నాయకులు తుల రాయమల్లు,కట్టెకోల శేఖర్,సుంక రాజయ్య, బండారి లింగయ్య,కట్కూరి శంకరయ్య,సుంక నడిపిరాజయ్య,గుడెల్లి కిరణ్,కట్టెకోల సదానందం,గుడ్ల రమేష్,బుర్ల రాకేష్,బుదరపు రాజు,తదితరులు వీరిని ఘనంగా సన్మానించారు.

# దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

**ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలి**

**వాస్తవం : ఫెర్టిలైజర్ సిటీ**

ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక బహిరంగ సభ - కరపత్రం ఆవిష్కరణ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటారం మండల కేంద్రంలో ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ప్రపంచ ఆదివాసీ, దినోత్సవం సందర్భంగా కాటారం మండల కేంద్రం లో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభకు సంబందించిన కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం, ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ స్తూపం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ, హక్కుల సంఘీభావ పోరాట వేదిక కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూ, అడవులలోని కొల్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్‌సల్వాజూడం,గ్రీన్ హంట్ ,ఆపరేషన్ సమాధాన్,ఆపరేషన్ అనకొండ,



చివరకు ఆపరేషన్,కగార్ పేరుతోఆదివాసులను, అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, అందులో బాగాంగానే దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు.దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు,దళితులు,మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు.భూమి, భుక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుందని అన్నారు.కావున ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన,విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో,ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు కె.విశ్వనాథ్,టి.రత్నకుమార్, గుమ్మడి కొమురయ్య,రామిళ్ల బాపు,ఐతా బాపు,పులిపాక రవీందర్, సుంకరి మల్లేష్,గడ్డం లక్ష్మణ్, కొండ గొర్ల గట్టయ్య,అక్కల బాపు, రామిళ్ల కిరణ్,పాల్గొన్నారు.

# బీఎస్పీకి అధికారం ద్వారానే బహుజన జాతుల్లో అభివృద్ధి

కొండా చరణ్ బహుజన్ సమాజ్ పార్టీ
చర్ల మండల అధ్యక్షులు

చర్ల : వాస్తవం




చర్ల మండల కేంద్రంలోని బి ఎస్ పి మండల కార్యాలయంలో,మండల ముఖ్య నాయకుల,సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు కొండా చరణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీలో ఆవుల అన్నపూర్ణకు,కొండా చరణ్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అన్నపూర్ణ,చేరిక బహుజన ఉద్యమానికి బలం, చేకూరుస్తుందని ఆమెకు పార్టీ అండగా ఉంటుందని,కొండా చరణ్ అన్నారు.ఏళ్ల తరబడి అగ్రవర్ణ ఆధిపత్య, భావజాలం కలిగిన కులాల పార్టీలకు అధికారం ఇవ్వడం, ద్వారా బహుజనులకు న్యాయం జరగడంలేదని భారత రాజ్యాంగ ఫలాలు బహుజన జాతులకు అందడం లేదని అన్నారు. కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ లు బహుజన జాతులకు అధికారం దక్కకుండా కుట్రలు పన్నుతున్నారని, విమర్శించారు సంక్షేమ పథకాలను ఎరవేసి బహుజన జాతులను ఎల్లకాలం అధికారానికి దూరం చేయాలేరు అని ,తెలిపారు.రాజ్యాధికారంలో బహుజనులకు ( ఎస్సీ ఎస్టీ బిసి మత మైనారిటీ ప్రజలకు) సమాన వాటాను అగ్రవర్ణ అధిపత్యా కులాల పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ లు ఎన్నటికీ ఇవ్వవు అని అన్నారు.కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీ ప్రజలు ఆ పార్టీలను తక్షణమే వేదాలని అనాదిగా బహుజన జాతులకు, నష్టం చేస్తున్న ఈ పార్టీలకు అధికారం ఇవ్వడం అనేది మన వేలుతో మన కంటిని పొడుసుకున్నట్లే అని అన్నారు.రాజ్యాధికారంలో, సర్వ సమానత్వం కోసం బీఎస్పీ ఆధ్వర్యంలో జరుగుతున్న, ఆత్మగౌరవ,ఉద్యమం జరుగుతుందని,ఆ ఉద్యమాన్నీ, బహుజనలు ఐక్యంగా బలపరచాలనీ కోరారు. బీఎస్పీకి, అధికారం ఇవ్వడం ద్వారానే బహుజన జాతుల్లో, అభివృద్ధి జరుగుతుంది,భవిష్యత్తు బిడ్డల రక్షణ కోసం ఉజ్వల భవిష్యత్తు, కోసం వచ్చే ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ బీసీ మత మైనారిటీ ప్రజలు ఐక్యతతో బహుజన బలాన్ని నిరూపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు,గోగికార్ రామలక్ష్మణ్, పార్టీ మండల కార్యదర్శి,సామల ప్రవీణ్, పార్టీ మండల కోశాధికారి చెన్నం మోహన్, పార్టీ మండల ఈసీ మెంబర్,గుర్రాల విజయ్ కుమార్, పార్టీ ఉప్పరగూడెం సెక్టార్ ప్రధాన కార్యదర్శి, ఎస్కె జహీరుద్దీన్ భాష, పార్టీ మండల నాయకుడు ఎం సందీప్ వర్మ, తదితరులు, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ,ఉద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

చర్ల : వాస్తవం



ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్ పి సి)ఆధ్వర్యంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చర్ల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్కి టీ ఎస్ యు టీ యఫ్,టీ పి టీ యఫ్, ,ఏ టీ యఫ్ల తరపున కొన్ని డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు ఈ వినతి పత్రంలో విద్య, ఉద్యోగ,ఉపాధ్యాయ రంగంలో ఏండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని ఈ క్రింద విధంగా సూచించారు అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని జూలై 1 బీ 2023 నుండి అమలు చేయాలని సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని ప్రమోషన్లు , బదిలీల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని జీవో నెంబర్ 25 ను సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి. 40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ఉండాలని రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ అన్నింటిని వెంటనే మంజూరు చేయాలని జూనియర్ లెక్చరర్ పదోన్నతులలో స్కూల్ అసిస్టెంట్లకు 40% వాటాను పునరుద్ధరించాలని ప్రభుత్వ ఉద్యోగస్తులు అందరికీ వీలైనంత త్వరగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని గురుకుల పాఠశాలల టైం టేబుల్ ను శాస్త్రీయంగా సవరించి విద్యార్థులు ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్పు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని 5571 పి ఎస్ఎ హెచ్ యం పోస్టులు మంజూరు చేయాలని తదితర డిమాండ్లన్నింటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో . టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి మురళీమోహన్, చర్ల మండల అధ్యక్షులు:కె.రాంబాబుబీప్రధాన కార్యదర్శి:వి.బాలకృష్ణబీ మహిళా ఉపాధ్యక్షురాలు:పి.రాధ, టీపీటీఫ్ బాధ్యులు పి.శ్రీనివాస్ ఏ టీ యఫ్ ప్రధాన కార్యదర్శి.పి.నాగేశ్వరరావు,టీ.నరసింహరావు,టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ సభ్యులు సిహెచ్.హిమగిరి బాబు, జలంధర్,కె.శ్రీలక్ష్మి,వీర్రాజు,శ్రీధర్,వి . ఫిలిప్,ప్రదీప్,శంకర్ రావు,మనోహర్,తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం మేమున్నాం సహాయ కమిటీ ఆధ్వర్యంలో నిరుపేదకు ఆర్థిక సహాయం

చర్ల : వాస్తవం



చర్ల మండల పరిధిలోని లింగాపురం గ్రామానికి చెందిన మైపా నీలయ్య (58) సంవత్సరాలు, దినసరి కూలీ, ముగ్గురు పిల్లలకు పెళ్లిళ్లు చేసి భార్య భర్తలు కలిసి కూలీనాలి చేసుకొని జీవిస్తున్న క్రమంలో... పక్షవాతం సోకి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పరిస్థితి. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు మీకోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి, పలువురు దాతల నుంచి సేకరించిన 7,000/- సొమ్మును శుక్రవారం చర్ల లోని మేమున్నాం కార్యాలయంలో, దొడ్డి తాతారావు మాష్టారు చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ పేదవారు కష్టాల్లో ఉన్నప్పుడు మనమంతా తలా ఓ చేయి వేసి సహాయమందిస్తే వారు ఎంతో స్వాంతన పడతారని, అలా చేయడం ఎంతో పెద్ద పుణ్యకార్యమని, ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి ఈ విధమైన సేవా కార్యక్రమాలలో పాలు పంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దొడ్డి సూరిబాబు,పంజా రాజు,కవ్వాల రాము,దొడ్డ ప్రభుదాస్,గాదెరాజు ప్రసాద్,మడిపల్లి ప్రవీణ్,దొడ్డి రామ్మోహన్,జట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బనకచర్ల ప్రాజెక్టుపై

## విద్యార్థులకు అవగాహన సదస్సు



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీబి

పెద్దపల్లి పట్టణంలో గల గాయత్రి డిగ్రీ కళాశాల,ట్రినిటీ విద్యాసంస్థలలో గోదావరి బనకచర్ల పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తో తెలంగాణ రేవంత్ రెడ్డి కలిసి తెలంగాణ ప్రజలకు ఏ విధంగా ద్రోహం చేస్తున్నారో బిఆర్ఎస్వి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి జిల్లా ఇన్చార్జ్ రాజోజుల శివకుమార్ విద్యార్థులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ తెలంగాణ అవునత్వాన్ని తాకట్టు పెట్టిన రేవంత్ రెడ్డి చేస్తున్న ద్రోహాన్ని ఎండగట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి,ఉప్పు శివకుమార్ పెద్దపల్లి కోఆర్డినేటర్,గోవర్ధన్,మనోజ్, అరుణ్,సాయి మొదలైన విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులను సన్మానించిన ఆలయ కమిటి



వాస్తవం : క్యాతన పల్లి

శ్రీశ్రీశ్రీ గాంధారి మైసమ్మ జాతర ఆలయ కమిటి కి అన్ని రకాలుగా సహకరించినఅధికారులుమందమర్రి సిఐ శశిధర్ రెడ్డిని ఆర్కెపి పట్టణ ఎస్ ఐ రాజశేఖర్ మందమర్రి ఎస్సై రాజశేఖర్,క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్ గద్దె రాజును ఆలయం కమిటి సభ్యులు ఆలయఆవరణలోసన్మానించారు.ఈ కార్యక్రమంలో జక్కుల సమ్మయ్య,టి.ఎం సత్యనారాయణ,పారుపల్లి తిరుపతి,భీమ సుధాకర్,మొగిలి,కనకయ్య,కందునూరి రాజయ్య,వేణంక కుమార్,రాగం తిరుపతి,పల్లె ఓదెలు, పోరెడ్డి మొండి,నల్లగొని కుమార్ గౌడ్,జక్కుల శంకర్, ప్రధాన అర్చకులు రమణాచారి,లవ కుమార్ అయ్యగారు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో

# నిందితులను పట్టుకోవడంలో పోలీస్ జాగిలాల పాత్ర కీలకం

**పోలీస్ జాగిలాలకు నుతంగా నిర్మించిన గదులను ప్రారంభించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

నేరాల నియంత్రణలో నిందితులను పట్టుకోవడం పోలీస్ జాగిలాల పాత్ర కీలకమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే వెల్లడించారు. పోలీస్ జగిలాలు డ్రగ్స్, నేర పరిశోధన, భద్రతా చర్యలు, మాదకద్రవ్యాల నియంత్రణ, విపత్తు పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయిని, శిక్షణా సామర్థ్యం వల్ల విభిన్న ఆపరేషన్లలో వీటిని వినియోగిస్తున్నామని ఎస్పీ తెలిపారు. పోలీస్ జగిలాల సంరక్షణలో భాగంగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో వాటి కోసం నూతనంగా నిర్మించిన గదులను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. విశ్వాసానికి మారు పేరుగా నిలిచే జాగిలాలు పోలీస్ శాఖకు నేర పరిశోధనలో కీలకంగా మారుతున్నాయిని హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జగిన సమయంలో నిందితులను పట్టించడం, సంఘవిద్రోహులు అమర్చే పేలుడు పదార్థాలను గుర్తించి భారీ ప్రాణ, ఆస్తి నష్టం నివారించడంలో పోలీసు జాగిలాలు అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నాయని అన్నారు. మాదకద్రవ్యాలు, బాంబులు, ఇతర అనుమానాస్పద వస్తువులను గుర్తించడంలో ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయని, జిల్లాలో అనేక కేసులను ఛేదించడంలో ఆధారాల సేకరణలో వీటి పనితీరు ప్రశంసనీయమని అన్నారు. పోలీస్ జగిలాలకు అధునాతన శిక్షణ, వైద్య సంరక్షణ, తగిన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నాలుగు జగిలాలు ఉన్నాయని, వీటి నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణ పొందిన హ్యాండ్లర్స్ ఉన్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ లు కె కృష్ణ, కె మొగిలి, నటేష్, ఆర్ఐ లు రమేష్, యాదగిరి, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, డాగ్స్ హ్యాండ్లర్స్ కార్తీక్, సురేష్, శ్రీనివాస్, కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.





# కొల్చారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభం

**ప్రారంభించిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి**

**సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం**

**నర్సాపూర్ : వాస్తవం**

నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరియు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేడు మినీ ఆర్వో వాటర్ ప్లాంట్ లను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్లాంట్‌ను నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి తన స్వంత నిధులతో ఏర్పాటు చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై రాజిరెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ...ఇప్పటివరకు తాగునీటి సమస్యతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ మినీ ఆర్వో ప్లాంట్ ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం ఇచ్చింది. ఇది విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ఎంతో కీలకంగా మారనుంది అని అన్నారు. విద్యార్థులు స్పందిస్తూ ఇప్పటివరకు మేము బాటిల్ నీటిపై ఆధారపడాల్సి వచ్చేది. ఇప్పుడు కాలేజీలోనే స్వచ్ఛమైన నీరు లభించడం చాలా సంతోషకరం. ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ "విద్యార్థుల ఆరోగ్యం మరియు భవిష్యత్తు నాకు చాలా ముఖ్యం. ప్రభుత్వంపై ఆధారపడకుండా వ్యక్తిగతంగా చేపట్టిన ఈ చిన్న ప్రయత్నం వారికి ఉపయోగపడితే అదే నాకు పెద్ద ఆనందం. ఇది నా సామాజిక బాధ్యతగా భావిస్తున్నాను" అని అన్నారు. ఈ ప్లాంట్ ద్వారా కళాశాలలో రోజూ వందలాది మంది విద్యార్థులకు శుద్ధి చేసిన తాగునీటి లభ్యత కలగనుంది. ఇదే విధంగా అవసరమున్న ఇతర విద్యా సంస్థల్లో ఇలాంటి సౌక ర్యాలు కల్పించేందుకు ప్రయత్నిస్తానని రాజిరెడ్డి తెలిపారు.






# ఒక్కసారి పంట వేసుకుంటే 30 సంవత్సరాలు నికర ఆదాయం

**వాస్తవం : మాడుగుల**

మాడుగుల మండలంలోని ఆయిల్ ఫామ్స్ సాగు చేస్తున్న రైతులకు కొత్తగా ఆయిల్ ఫామ్ సాగు చేయాలనుకుంటున్న రైతులకు మాడుగుల రైతు వేదికలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ జిల్లా అధికారి సురేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు కొరకు ప్రభుత్వము చాలా రకాల రాయితీలను ఇస్తుందని కాబట్టి రైతులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిప్యూటీ డైరెక్టర్ నీరజ గాంధీ మాట్లాడుతూ హార్టికల్చర్ అగ్రికల్చర్ ద్వారా చేపడుతున్న ఆయిల్ పామ్ సాగు పథకాలు సద్వినియోగం చేసుకొని రైతులు దీర్ఘకాలిక పంట లాభాలను పొందవచ్చని సూచించారు ఒకసారి ఆయిల్ పామ్ పంట వేసుకుంటే 30 సంవత్సరాల వరకు రైతుకు నికరఆదాయం వస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల రైతులు వ్యవసాయ అధికారి అరుణకుమారి వ్యవసాయ విస్తరణాధికారులు ప్రసన్న, భార్గవి ప్రియాంక నవ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు



## ఇడి కోల్ మూమెంట్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన జి.యంలు



**వాస్తవం : రామగిరి**

సింగరేణి సంస్థ నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్ ) గా పదవీ బాధ్యతలు స్వీకరించి మొదటి సారిగా రామగుండం రీజియన్ కు విచ్చేసిన బి.వెంకన్న జాదవ్, ఐ.ఆర్.టి.ఎస్ ను శుక్రవారం రామగుండంలోని ఇల్లందు అతిథిగృహం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలకు సంబంధించిన వివరాలను, అలాగే బొగ్గు ఉత్పత్తి, రవాణా సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, రామగుండం రీజియన్ క్వాలిటీ జనరల్ మేనేజర్ డి.బైద్య పాల్గొన్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



# అధ్వానంగా మారిన ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిస్థితి

### ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
### కలెక్టర్ స్పందించాలని వేడుకోలు

వాస్తవం: వేములవాడ

వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సరైన మూత్రశాలలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలో సరైన సౌకర్యాలు లేవని, వెంటనే కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని విద్యార్థులు కోరుతున్నారు. వర్షాకాలంల కళాశాల గ్రౌండ్ సముద్రాన్ని తలపిస్తోందని, కళాశాల భవనాలు పెచ్చులూడి ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. గతంలో కూడా అధికారుల దృష్టికి ఈ సమస్యలు తీసుకెళ్లిన సందర్భాలు ఉన్నాయి. కళాశాలలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతోనే వర్షం కురిసిన సమయంలో మూత్రశాలలకు వెళ్లేందుకు ప్రధాన రోడ్డు కూడా జలమయంగా మారి ఇబ్బంది పడుతున్నారు విద్యార్థులు. కళాశాల తో పాటు కళాశాల గ్రౌండ్ పంచర ప్రాంతాలను సంబంధిత అధికారులు పరిశుభ్రం చేయాలని విద్యార్థులు కోరుతున్నారు. ఈ సమస్యలపై కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ శరత్ ను వివరణ కోరగా..





కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీనిపై అధికారులు స్పందించి నిధులు కూడా మంజూరు చేశారని, త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. కొన్ని సంవత్సరాలుగా కళాశాలలో ఉన్న సమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పటికీ పనులు ఇప్పటికి ప్రారంభం కాకపోవడం గమనార్హం.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావుకు ఘన స్వాగతం

వాస్తవం : బాలాపూర్

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావుకు శుక్రవారం బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ పరిధి నాదరుగుల గ్రామంలో బిజెపి కిసాన్ మోర్చా ఏపీఎంసీ కన్వీనర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి నూతనంగా నిర్మించినటువంటి ఏ.ఆర్.ఆర్ రిసార్ట్ను రామచందర్ రావు ప్రారంభించారు. రాష్ట్ర అధ్యక్షునిగా నియామకమైతొలిసారిగా నియోజకవర్గానికి వచ్చిన రామచంద్రరావుకు బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పూల బొకేలు, పూల దండలు, శాలువాలతో సత్కరించి, గజమాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో



బడంగ్పేట్ బిజెపి మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడ రామకృష్ణారెడ్డి, వీరకర్ణరెడ్డి, ఏనుగు ప్రభాకరరెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, దాడిగె శంకర్, సునీత శ్రీకాంతగౌడ్, అనిత ప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్, ఇంద్రాసేన, గడ్డం లక్ష్మారెడ్డి, శ్రీశైలంచారి, సహకార బ్యాంక్ డైరెక్టర్లు తోట ప్రభాకర్ రెడ్డి, పుల్లారె డ్డి, టి.గిరిరాజు కల్లెం లక్ష్మారెడ్డి, క.సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రమాద బీమా చెక్కు పంపిణీ

వాస్తవం : సిరిసిల్ల

ది గాయత్రి బ్యాంకు ఖాతాదారులైన ఉప్పుల శ్రీకాంత్ ప్రమాదవశాత్తు మరణించగా, మృతుడికి ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదభీమా సౌకర్యం ద్వారా నామిని అతని తల్లి ఉప్పుల గౌరవ్వ కు 1లక్ష రూపాయల చెక్కును మానేర్ నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు చింతోజు భాస్కర్ చేతులమీదుగా శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి గాయత్రి బ్యాంకు బ్రాంచి మేనేజర్ సమ్మెట శ్రీనివాస్, సీనియర్ ఆఫీసర్ చిగురు శ్రీకాంత్, జూనియర్ ఆఫీసర్ జగ్గాని శరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానేర్ నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు అయిన చింతోజు భాస్కర్ మాట్లాడుతూ.... మధ్యతరగతి వ్యాపార, ఉద్యోగ వర్గ ప్రజలకు ది గాయత్రి బ్యాంకు ఋణాలను ఇస్తున్నారని, నామమా



త్రపు చార్జీలతో లక్ష రూపాయల ప్రమాద భీమా ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు తమ వంతు బాధ్యతని నిర్వర్తించగలుగుతున్నారని అన్నారు. వినియోగదారులకు 24 గంటలు ఎటిఎం లో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా సిరిసిల్ల, పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తున్నామని అన్నారు. అనంతరం బ్రాంచి మేనేజర్ సమ్మెట శ్రీనివాస్ గారు మాట్లాడుతూ.. బ్యాంకులో అన్ని రకాల సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు.

### ఓబిసి భాగ్య దారి న్యాయ సమ్మేళనలో

# శ్రీమాన్ తాడూరి

### ఢిల్లీ ఓబీసీ సమ్మేళనంలో పెద్దపల్లి కాంగ్రెస్ శ్రేణులు



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భాగ్య దారి న్యాయ సమ్మేళన్ ఓ బి సి కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. శుక్రవారం కొత్త ఢిల్లీలో జరిగిన ఓబీసీ సమ్మేళనంలో పెద్దపల్లి ఓబీసీ నాయకులు తాడూరి శ్రీమన్నారాయణ నేతృత్వంలో పలువురు ఓబీసీ నాయకులు ఢిల్లీకి తరలి వెళ్లారు. జితినే జితినే భాగ్య దారి ఉత్తునే ఉత్తునే ఇషా దారి అంటూ రాహుల్ గాంధీ నేతృత్వంలో సాగిన ఓబీసీ సమ్మేళనం విజయవంతమైంది. దేశవ్యాప్తంగా 50 శాతం రిజర్వేషన్ సీలింగ్ ఎత్తి వేసేదాకా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సామాజిక ఉద్యమాలు నడిపించడం జరుగుతుందని శ్రీమన్నారాయణ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ సూచనల మేరకు ప్రైవేట్ విద్యా సంస్థలలో ఓబీసీలకు రిజర్వేషన్ వర్తింప చేసేలా కార్యచరణను రూపొందించుచున్నట్లు శ్రీమన్నారాయణ తెలిపారు. ఈ ఓబీసీ సమ్మేళనంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు జిల్లా ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, మక్కానిషింగ్ రాజ్ ఠాకూర్ లు పాల్గొన్నారు.

### ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

# ఆకస్మిత తనిఖీ



వాస్తవం : తంగళ్ళపల్లి

రాష్ట్ర ప్రభుత్వం తరపున వ్యవసాయ ఉత్పత్తుల కమిషనర్ మరియు కార్యదర్శి ఆదేశాల మేరకు ఎరువులు నిలువలు మరియు అమ్మకాలపై ఆకస్మిక తనిఖి అధికారిగా నియమితులైన ఎస్ వి ప్రసాద్ జాయింట్ రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీస్ /జిఎం హెచ్ ఏ సి ఏ హైదరాబాద్ మరియు జిల్లా సహకార అధికారిరాజన్న సిరిసిల్ల టి. రామకృష్ణ ఈరోజు నేరెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల సంబంధించిన రికార్డులన్నీ పరిశీలించి రైతులకు అన్నివేళలా ఎరువులు అందుబాటులో ఉంచుతూ రైతులకు సంఘాల ద్వారా సేవలు అందించాలని ఆదేశించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్.బి.రమాదేవి సంఘ కార్యదర్శి అజయ్ సిబ్బంది అంజయ్య రాజయ్య సాయి తదితరులు పాల్గొన్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190





## నాచారం డివిజన్‌లో

# జోనల్ కమిషనర్ పర్యటన

వాస్తవం : ఉప్పల్

నాచారం డివిజన్‌లో పలు సమస్యలపై శుక్రవారం జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ పర్యటిం చారు.కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ నాచారం లోని పలు సమస్యలను జోనల్ కమిషనర్‌కు వివరిం చారు. ప్రధానంగా నాచారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరుకోవడంతో సుమారు నాలుగు సంవత్సరాల క్రితం కూల్చివేయడం జరిగిందని ఆ స్థానంలో నూతన అంగన్వాడి స్కూల్ నిర్మించాలని,నాచారం డివిజన్ వార్డు కార్యాలయాన్ని సుమారు కో టి 50 లక్షల రూపాయలతో స్టిల్స్ మూడు నిర్మా ణం పూర్తి చేయడమైనది కేవలం లిఫ్ట్ సౌకర్యంలేకపోవడం తో వార్డు కార్యాలయం ప్రారంభించలేదని లిఫ్టు మంజూరు చేయాలని,పటేల్ కుంట చెరువు వద్ద నిర్మిం చిన శివరేజ్ డైవర్షన్ పైప్లైన్ పనులను తొందరగా పూర్తి చేయాలని,ఎర్రకుంట లోని హిందూ స్మశాన వాటికను వైకుంఠధామముగా తీర్చిదిద్దాలని,పటేల్ కుంట చెరువును సుందరీకరించి వాకింగ్ ట్రాక్ ఏర్పా టు చేయాలని,రెడ్డి స్మశాన వాటికలో కూలిపోయిన కాంఇఃపౌండ్ వాల్ నిర్మించి మిగిలిన వసతులకు నిధు లు మంజూరు చేయాలని, డివిజన్ లో 5 ప్రాంతాలలో ఓపెన్ జిమ్ మంజూరు చేయాలని కార్పొరేటర్ కోరారు.అనుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ త్వరలోనే అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాప్ర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్,డిప్యూటీ ఇంజ నీర్ బాలకృష్ణ,అసిస్టెంట్ ఇంజనీర్ వినీత్,బిఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి,కట్ట బుచ్చన్న గౌడ్,రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.





## పుట్టిన చోటే శిశువులకు ఆధార్




వాస్తవం: సిరిసిల్ల

చిన్నారులకు ఆధార్ తీసుకోవడానికి తల్లిదండ్రులు పడే కష్టాలకు స్వస్తి పలికేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు చేపట్టింది.పుట్టిన వెంటనే శిశువులకు ఆధార్ జారీ చేయాలని నిర్ణయించింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్ వాడీ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రత్యేకంగా శిశు ఆధార్ సేవా కేంద్రాలు ప్రారంభించింది.జనన ధ్రువపత్రం, వేలిముద్రలు తీసుకుని అక్కడికక్కడే ఆధార్ కార్డు జారీ చేస్తారు.

## సిరిసిల్ల పద్మశాలి సంఘం

# యథాతథంగా కొనసాగాలి


in
O.P.No. 5 of 2025

ween:-

himmani Prakash, S/o. Narsaiah, Age: 64 years, Occ: Business, R/o. H.No.8-6-24/1, Nehru Nagar, Sircilla Town, Rajanna Sircilla District, Telangana – 505301.

Kodam Ravi, S/o. Shankaraiah, Age: 54 years, Occ: Business, R/o. H.No. 3-5-17/1/1/A, Shanthi Nagar, Sircilla Town, Rajanna Sircilla Sircilla Dist., Telangana, 505301. ...Pet/Petitioner

AND

That Padmashali Sangham, Sircilla(Regd.No.1455/1982) Regd. Office: Markendeya Veedhi, Sircilla Town, Rajanna Sircilla District, Telangana, 505301 R/by its Adhoc Committee members:viz., Yella Laxminarayana, Jindham Chakrapani, Goli Venkataramana, Mandala Saathyam, Guduri Praveen and Manche Srinivas i.e., Respondent No. 2 to 7.

. That Goli Venkataramana,.S/o. Dharamaiah, Age: 54 years, Occ: Business, R/o. H.No. 5-8-32, Pochamma Veedhi Sircilla Town and Mandal, Rajanna

వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల పద్మశాలి సంఘం ఎన్నికలు నిలిపివేస్తూ నేటి యథాస్థితిని కొనసాగించాల్సిందిగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.పత్రికా ప్రకటన ఈరోజు అనగా తేదీ 25 జూలై 2025 రోజున చిమ్మని ప్రకాష్,కోడం రవి గార్లు సంగీతం సాయిరాం, ఇప్పకాయల భరత్ కుమార్ లు న్యాయవాదుల ద్వారా దాఖలు చేసినటువంటి పిటిషన్ను స్వీకరిస్తూ ఇరువురి న్యాయవాదుల వాదనలు విన్న కోర్టు తేదీ 27 జూలై 2025 ఆదివారం రోజు జరగాల్సిన ఎన్నికలపై యథాస్థితిని కొనసాగించవలసిందిగా రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది.ఇట్టి కేసును ఆగస్టు 4వ తేదీకి వాయిదా వేయడం జరిగింది.

## బీసీల పేరుతో ముస్లింలకు కేటాయిస్తున్న రిజర్వేషన్ ఎత్తివేయాలి

స్థానిక ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుచుకుంటాం

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

ఎన్.రామచందర్ రావు

వాస్తవం : బాలాపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పేరుతో ముస్లింలకు కేటాయిస్తున్న రిజర్వేషన్లను ఎత్తివేస్తే బిజెపికి ఎటువంటి ఇబ్బంది లేదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ఎన్.రామచందర్ రావు తొలిసారి మహేశ్వరం నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు కార్యాలయంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ ఇ క్యాటగిరి పెట్టింది విద్యార్థులకు, ఉద్యోగుల కోసమేనని వార్డు సభ్యులకు ఎంపిటిసి స్థానాల కోసం కాదని అన్నారు.రంగారెడ్డి జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుచుకుంటామని జోష్యం చెప్పారు.అలాగే జడ్పీ చైర్ పర్సన్ని కూడా కైవసం చేసుకుంటామని రామచంద్ర రావు ధీమా వ్యక్తం చేశారు. గ్రామాల వారిగా ప్రతి ఒక్క కార్యకర్త బిజెపి గెలుపు కోసం పోరాడాలని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని, కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సుధాకర్ శర్మ,అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, ఆర్కే పురం మాజీ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి,కడారి జంగయ్య యాదవ్, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు వీరకర్ణ రెడ్డి, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి,మాజీ కార్పొరేటర్లు రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,వివి ధ మండల,మున్సిపాలిటీ,కార్పొరేషన్,డివిజన్ అధ్యక్షులు, యువ మోర్చా నాయకులు,మహిళా మోర్చా నాయకురాలు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అక్రమ కట్టడాలపై అధికారుల నజర్




వాస్తవం : రాజేంద్రనగర్

అక్రమ కట్టడాలపై దృష్టి సారించిన జిహెచ్ఎంసి అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పరపల్లిలో భవన నిర్మాణంలో భాగంగా అక్రమంగా తవ్వుతున్న సెల్లార్ తవ్వకాలను అడ్డుకున్నారు. పిల్లర్ నెంబర్ 182 వద్ద సర్వేనెంబర్ 13 లో ఉన్న ప్లాట్ నెంబర్ 3,4లో అక్రమంగా సెల్లార్ నిర్మాణం జరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో జిహెచ్ఎంసి సిబ్బంది నిర్మాణ పనులను నిలిపివేసి సీలు వేయడం జరిగింది. సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సాధించామని నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని అధికారులు తెలిపారు.

## వేములవాడ అర్బన్ మండల విద్యాధికారికి సన్మానం

వాస్తవం : వేములవాడ

వేములవాడ అర్బన్ నూతన మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన బాణాల సదానందంని శుక్రవారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.వేములవాడ పట్టణంలో గవర్నమెంట్ హైస్కూల్లో జరిగిన ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో గతంలో మండల విద్యాధికారిగా సేవలు అందించిన బన్నాజీ ని సన్మానించారు.అలాగే నూతన మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన బాణాల సదానందంని సన్మానించారు. అదేవిధంగా రూరల్ మండల విద్యాధికారి లోకిని కిషన్ని కూడా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాజారత్నం,శ్రీకాంత్ రావు,సదానందం,ఉపాధ్యాయులు పులి రాంగోపాల్ గౌడ్,విక్కుర్తి లక్ష్మీనారాయణ గౌడ్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# త్వరలో ఢిల్లీలో జరగబోయే సదస్సుకు భారీగా తరలివెళ్తాం

డాక్టర్ కోట నీలిమ

వాస్తవం : జూబ్లిహిల్స్



త్వరలో ఢిల్లీలో జరిగే రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు తెలంగాణ నుంచి భారీగా న్యాయవాదులతో తరలివెళ్తామని పీసీసీ ఉపాధ్యక్షురాలు,లీగల్ సెల్ ఇంచార్జి, కంటెస్ట్ డ్ ఎం ఎల్ ఏ అభ్యర్థి(సనత్ నగర్ నియోజక వర్గం) డాక్టర్ కోట నీలిమ తెలిపారు. ఢిల్లీ సదస్సు నేపథ్యంలో పీసీసీ లీగల్ సెల్ ఛైర్మెన్ పొన్నం అశోక్ గౌడ్ అధ్యక్షతన జరిగిన లీగల్ సెల్ మీటింగ్ కు కోట నీలిమ హాజరై ఆమె మాట్లాడుతూ తెలంగాణలో రాజ్యాంగ స్ఫూర్తితో సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. భారత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ దేశమంతా పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా చూశారన్నారు. ఈ నేపథ్యంలో దేశంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీలు,ఆదివాసీలు,మహిళలతో మమేకమయ్యారని తెలిపారు.రాహుల్ గాంధీ ఆశయాల మేరకే తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. త్వరలో (వచ్చే నెల ఆగస్ట 2) రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన ఢిల్లీలో రాజ్యాంగ పరిరక్షణ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సుకు తెలంగాణ నుంచి భారీగా న్యాయవాదులతో తరలి వెళ్తామని చెప్పారు. ఇందులో భాగంగా న్యాయ నిపుణులతో పలు అంశాలపై చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, భారీ ఎత్తున న్యాయవాదులు పాల్గొన్నారు.






## ఏసీబీకి పట్టుబడ్డవారిని

# శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలి

**అవినీతిపరులను మళ్లీ ఉద్యోగంలోకి తీసుకుంటే ఏసీబీ శాఖను అవమానపరిచినట్లే**

**ఎన్ హెచ్ ఆర్ సి. పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బూర్ల వంశీ**

వాస్తవం : పెద్దపల్లి

అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కు పట్టుబడ్డవారిని శాశ్వతంగా ఉద్యోగం తొలగించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బూర్ల వంశీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఏసీబీ నిర్వహించే దాడులలో లంచాలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిన వారు ఎలా సుద్ధపూసలు అవుతారని,అసలు వారు నిర్దోషులు ఎలా అవుతారని ఆయన అన్నారు.కోర్టులలో నిర్దోషులమని క్లీన్ చీట్ తెచ్చుకొని మళ్లీ వారు ఉద్యోగంలోకి వస్తే ఇంకా వారి ఆగడాలకు హద్దు,అదుపు ఉండదని ఆయన అన్నారు.ఒక రకంగా చెప్పాలంటే అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) నుఅవమానపరిచినట్లేనని ఆయన అన్నారు.ఏసీబీకి చిక్కిన కూడా కోర్టుల ద్వారా మళ్లీ ఉద్యోగంలోకి రావచ్చుననే అభిప్రాయం ఇప్పటికే ఉందని కాబట్టి పూర్తి ఆధారాలతో పట్టుబడ్డ వారిని శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలని ఆయన ప్రభుత్వానికి కోరారు.లేనట్లయితే ఏసీబీ పట్ల ఎవరికి భయం,భక్తి ఉండవని ఆ శాఖను ఎవరూ పట్టించుకోరని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.అవినీతి అక్రమార్కులపై చర్యలు తీసుకునే విషయంలో ఏసీబీకి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని వారు తీసుకునే నిర్ణయాన్ని న్యాయస్థానాలు,ప్రభుత్వాలు గౌరవించాలని ఆయన కోరారు.ఏసీబీకి చిక్కిన అవినీతి అక్రమార్కుల విషయంలో చట్టాలను కఠినతరం చేయాలని,దోషులను శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించి,వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే విధంగా గౌరవ కోర్టులు,ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు.ప్రతి రెవిన్యూ డివిజ న్ కేంద్రాలలో ఎసిబి కోర్టులను ఏర్పాటు చేయాలని ,ప్రజాధనం కాపాడడానికి ఏసీబీకి సమాచారం అందించిన వారిని దేశభక్తులుగా గుర్తించాలని,వారికి అర్హత ను బట్టి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కమలాకర్,నాయకులు రాజ్యలక్ష్మి, నంబయ్య,సదయ్య తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ

ఎమ్మెల్యే మందుల సామేలు

వాస్తవం : అడ్డగూడూరు

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు.శుక్రవారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని ఎం.ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డితో కలిసి హాజరై లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మండలంలో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి, ఉచితంగా సన్న బియ్యం పంపిణీ జరుగుతుందన్నారు.నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినట్లు తెలిపారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందజేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నట్లు పేర్కొన్నారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తనదే అన్నారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ.. ప్రతి లబ్ధిదారుడు రేషన్ కార్డును భద్రపరచుకోవాలని, ప్రతి సంక్షేమ పథకానికి ఇది ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ వారం రోజుల్లో గా ఇండ్ల నిర్మాణం ప్రారంభించాలని లేనిచో ఇల్లు నిర్మించని వారికి రద్దుచేసి మిగతా అర్హులైన వారికి మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే సామేలు మొక్కలు నాటి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి , మోత్కూర్ మార్కెట్ ఛైర్మన్ విమల, వైస్ ఛైర్మన్ లింగాల నర్సిరెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు విద్యాసాగర్, చిత్తలూరు సోమన్న, రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి పసుమటి దుర్గ, మండల మహిళ అధ్యక్షురాలు బొమ్మగాని అంజమ్మ, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్,సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ,వల్లంభట్ల రవీందర్ రావు, బొమ్మగాని లక్ష్మయ్య, బాలెంల సైదులు, గూడెపు పాండు, కేసారపు శ్రీనివాస్ రెడ్డి, మహిళలు, లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# వానాకాలం చదువులు

**శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాల**

**వర్షం వస్తే ప్రాంగణం బురదమయం**

**భయం గుప్పట్లో విద్యార్థుల తల్లిదండ్రులు**

**నిద్రావస్థలో విద్యాశాఖ అధికారులు**



**హత్నూర:వాస్తవం**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత భవనాలు శిథిలావస్థకు చేరాయని కాసాల గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కొంతమంది యువకులు పాఠశాలలోని వసతులను పర్యవేక్షిస్తూ పాత భవనం పూర్తిగా శిథిలావస్థలకు చేరిందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగక ముందే పాంశాల భవనాన్ని రిపేర్ చేయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ హయాంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో నిర్మించిన నూతన భవనాలు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పిల్లలకు అందుబాటులోకి రాలేవని తెలిపారు. రెండు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు పాఠశాల ప్రాంగణం పూర్తిగా బురద మయంగా మారిందని అన్నారు. గతంలో విద్యార్థులు చదువుకోడానికి గదులు లేక ఇబ్బంది పడ్డ విషయాన్ని విద్యాశాఖ మండల అధికారులకు తెలియజేయగ ఈ విషయం మర్చిపోయి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల లోచదువుతున్న విద్యార్థులకు టాయిలెట్లు సరిగా లేక ఇబ్బందులు పడుతూ బయటికి పోయే పరిస్థితి ఉందని విద్యార్థులు చెబుతున్నారు. గత ప్రభుత్వంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో కట్టిన బిల్డింగ్స్ నాణ్యత లేకుండా బాత్రూం టాయిలెట్స్ అధ్వా నంగా మారాయని గ్రామస్తులు తెలిపారు.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నిర్మాణం ఆగిపోవడం వలన కొత్త భవనాలు పూర్తి కాలేదని గ్రామస్తులు అన్నారు.నేడు వర్షాలు కురుస్తుండడంతో పాత భవనం ఎప్పుడు కులుతుందో నాని భయంతో పాత భవనంలో చదువుకోలేకపోతున్నామని విద్యార్థిని విద్యార్థులు తెలిపారు. పాత భవనంలో వర్షాలు కురుస్తుండడంతో ఎక్కడికక్కడ వాటర్ లీకేజాయి కూర్చోవడానికి ఇబ్బందిగా మారిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించి పాత భవనాన్ని రిపేర్ చేసి, కొత్త భవనని విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.













